


# కరపత్రం

SINCE 2014

సోమవారం సెప్టెంబర్ 28,2026 సంపుటి : 2 సంచిక : 350 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## RRC దక్షిణ రైల్వేలో ఉద్యోగాలు.. అక్టోబర్ 18 వరకు దరఖాస్తుకు అవకాశం!

దక్షిణ రైల్వేలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ==జ, దక్షిణ రైల్వే ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి స్పోర్ట్స్ అండ్ గైడ్స్ కోటాలో లెవెల్-1, లెవెల్-2 పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం 17 ఖాళీలు ఉన్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 18, 2026లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి..చెన్నైలోని రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ , దక్షిణ రైల్వే పరిధిలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 2026--27 సంవత్సరానికి దక్షిణ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ లోని లెవెల్-1, లెవెల్-2 పోస్టులను 'భారత్ స్పోర్ట్స్ & గైడ్స్' కోటా కింద భర్తీ చేయనుంది.




## అక్టోబరు 12 నుంచి తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుమల:
శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. చాంద్రమానం ప్రకారం మూడేళ్లకోసారి అధికమాసం వస్తుంది. ఇలావచ్చిన సందర్భాల్లో కన్యామాసం(భాద్రపదం)లో వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం) నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుంచి 9 గంటల వరకు జరుగుతుంది.







## ప్రపంచ టూరిజం హబ్‌గా తెలంగాణ!

- » తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- » పెట్టుబడుల కోసం టూరిజం పాలసీ 2025--30
- » రామప్ప, యాదాద్రి, వరంగల్, మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- » ఎకో, టెంపుల్, మెడికల్, హెరిటేజ్ టూరిజానికి ప్రోత్సాహం
- » అడ్వెంచర్ టూరిజం, క్యారవాన్ పార్కులకు పెట్టుబడుల ఆహ్వానం
- » పర్యాటక రంగంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు

వరల్డ్ టూరిజం డే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, కోటలు, జలపాతాలు, అడవులు, వన్యప్రాణి ప్రాంతాలు, జానపద కళలు, పండుగలను ప్రపంచ పర్యాటక పటంలో మరింతగా పరిచయం చేయాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. రామప్ప, వరంగల్, యాదాద్రి, భద్రాద్రి, అలంపూర్, మేడారం, హైదరాబాద్ హెరిటేజ్ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. టూరిజం పాలసీ 2025-30 ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తూ ఎకో, టెంపుల్, మెడికల్, హెరిటేజ్, అడ్వెంచర్ టూరిజాన్ని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, రాష్ట్రాన్ని సందర్శిస్తున్న దేశ, విదేశీ పర్యాటకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని సహజ, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రత్యేకతలను ప్రపంచానికి మరింతగా పరిచయం చేయడంతో పాటు రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు అనేక రకాల పర్యాటక ఆకర్షణలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## పెండింగ్ యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం నిర్ణయం




- ▪ అర్హత ఉన్న కేసుల క్రమబద్ధీకరణకు ఆదేశాలు
- ▪ 22-ఏ సమస్యల పరిష్కారానికి ఫాస్ట్‌ట్రాక్ చర్యలు
- ▪ జీవో 118, 76కు అనుగుణంగా ఇప్పటికే ఉత్తర్వులు
- ▪ అనుమతులున్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి

హైదరాబాద్:
దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హత ఉన్న యూఎల్‌సీ కేసులను పరిశీలించి క్రమబద్ధీకరించాలని ఆదేశాలు జారీ చేసింది.



## తెలంగాణ సైబర్ క్రైమ్ చరిత్రలో రికార్డు.. రూ.14 కోట్లు పోగొట్టుకున్న డాక్టర్

సోమాజిగూడకు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారికి ఏఐ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్, ఐపీఓ పెట్టుబడుల పెడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని సైబర్ నేరస్తులు ఆశ చూపించడంతో ధని సెక్యూరిటీస్ అనే నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా రూ.3.37 కోట్లు పెట్టుబడులు పెట్టి ఆయన మోసపోయారు.

2
లో




## ఆర్‌టీఐ మినహాయింపు ఉత్తర్వులు వెనక్కి

- ▪ శాంతిభద్రతల విభాగంపై నిర్ణయం రద్దు
- ▪ ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల తీవ్ర వ్యతిరేకత
- ▪ పారదర్శకతపై పెద్ద ఎత్తున విమర్శలు
- ▪ గంటల్లోనే నిర్ణయాన్ని మార్చిన ప్రభుత్వం

### మేడిగడ్డ బ్యారేజ్ కు భారీగా వరద..

## 85 గేట్లు ఎత్తివేత




▪ భారీగా పెరిగిన వరద ఉధృతి ▪ 85 రేడియల్ గేట్లు ఎత్తివేత ▪ 1,01,530 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో ▪ ముంపు గ్రామాల ప్రజలకు అప్రమత్తత హెచ్చరిక ▪ NDSA సూచనల మేరకు గేట్లు ఎత్తిన అధికారులు ▪ నవంబర్‌లో పునరుద్ధరణ పనులు ప్రారంభం




### రూ.442 కోట్ల

## ఆస్తులు అటాచ్

- » మొత్తం జప్తు రూ.2,800 కోట్లు
- » ఎఫ్‌డీలు, భవనాలు, విల్లాలు, ఫ్లాట్లు సీజ్
- » మనీలాండరింగ్‌పై ఈడీ చర్యలు
- » బాట్లతో మోసాలకు పాల్పడ్డారన్న ఆరోపణ

దిల్లీ:
ఆన్‌లైన్ గేమింగ్ మోసాల ఆరోపణలు ఎదుర్కొంటున్న 'గేమ్స్ క్రాఫ్ట్', సంస్థకు భారీ షాక్ తగిలింది. ఇది వరకే రూ.2,400 కోట్లకుపైగా ఆస్తుల్ని జప్తు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ .. తాజాగా మరో రూ.442 కోట్ల విలువైన ఆస్తుల్ని అటాచ్ చేసింది. సంస్థకు చెందిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, వాణిజ్య భవనాలు, విల్లాలు, నివాససముదాయాలు, గ్రేమ్ క్రాఫ్ట్ టెక్నాలజీస్ యజమానుల పేరిట ఉన్న స్థిర, చరాస్థులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. మనీలాండరింగ్ చట్టం కింద ఆస్తుల్ని అటాచ్ చేస్తున్నట్లు ఆదివారం ఈడీ నోటీసులు పంపింది. ఇప్పటి వరకు గేమ్ క్రాఫ్ట్ సంస్థకు చెందిన రూ.2,800 కోట్లకు పైగా విలువైన ఆస్తుల్ని ఈడీ జప్తు చేసింది.గేమ్ క్రాఫ్ట్, రమ్మీ టైమ్ టెక్నాలజీస్ సంస్థలు.. రమ్మీ కల్చర్, రమ్మీ ప్రైమ్, ప్లేషిప్ తదితర మొబైల్ యాప్‌లను అభివృద్ధి చేసి, వాటి ద్వారా ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు ఈడీ ఆరోపిస్తోంది.

## బీఆర్‌ఎస్‌పై ప్రజలకు ప్రేమ తగ్గలేదన్న కేటీఆర్

- » రెండేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా
- » కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు
- » సిరిసిల్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- » నేతన్నల బకాయిలు, యార్న్ సబ్సిడీపై ప్రశ్నలు
- » భూముల రికవరీ వివరాలు వెల్లడించాలని డిమాండ్

హైదరాబాద్:
బీఆర్ఎస్ కు అధికారం మాత్రమే పోయిందని.. పార్టీ పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇంకా తగ్గలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.






### వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ

## ప్రధాని కాబోతున్నారు

- ▪ బీజేపీపై 'ఓటు చోరీ' ఆరోపణలు
- ▪ రాహుల్ కోసం దేశం ఎదురుచూస్తోందన్న మంత్రి
- ▪ పేదలందరికీ రేషన్ కార్డులే లక్ష్యమని వెల్లడి
- ▪ రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డులు పంపిణీ చేశామని ప్రకటన

2
లో

సూర్యాపేట:
వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత 12 సంవత్సరాలుగా బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని దేశం ఎదురుచూస్తోందని మంత్రి అన్నారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో గరిడేపల్లి, పాలకీడు, నేరేడుచర్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.




## మొబైల్ యూజర్లకు గుడ్ న్యూస్.. ఇక 28 కాదు 30 రోజుల ప్రీపెయిడ్ వ్యాలిడిటీ!

గుడ్ న్యూస్ మొబైల్ యూజర్స్.. మొబైల్ ప్రీపెయిడ్ వ్యాలిడిటీని పెంచుతూ ట్రాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. టెలికం సంస్థలన్నీ ప్రీపెయిడ్ వ్యాలిడిటిని 28 రోజుల నుంచి 30 రోజులకు పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. పెరిగిన వ్యాలిడిటీ అక్టోబర్ 22 నుంచి అమలు చేయాలని జియో, ఎయిర్ టట?, వీఐ తదితర టెలికం సంస్థలకు ఆదేశించింది.

మిగతాద్ది 2 లో




### తెలంగాణలో మరో 41 కొత్త బార్లు.. హైదరాబాద్‌లోనే 14, వచ్చే నెల 12 వరకు దరఖాస్తులు

తెలంగాణలో కొత్త బార్ లైసెన్సుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 41 కొత్త 2బీ బార్ లైసెన్సులకు ఎక్సైజ్ శాఖ దరఖాస్తులు ఆహ్వానించింది.

2
లో

# జూలు విదిలిస్తున్న సనాతన హిందూ సింహం

# అమెరికాలో పరిమళిస్తున్న సనాతన హిందుత్వం

మద్రి శంకరయ్య సిన్సినాటి, ఓహాయో స్టేట్,అమెరికా నుండి

మొన్న 20 సెప్టెంబర్ 2026 ఆదివారం రోజున ఇండియానా స్టేట్ లోని కొలంబస్ నగరంలో అమెరికాలోని హిందూ కమ్యూనిటీ ఘనంగా వినాయక నిమజ్జనం జరిపింది. భారతదేశంలో జరిపినట్టుగానే సాంప్రదాయబద్ధంగా ఉత్సాహంగా ఉరకలెత్తే కసితో జరిపిన ఈ కార్యక్రమం ఎన్నెన్నో సంఘటనల ప్రతిరూపంగా కనిపించింది.
ఈ కార్యక్రమంలో నేను స్వయంగా పాల్గొన్నాను.

హిందువులు ఎక్కడ ఉన్నా ఏ దేశంలో ఉన్న అక్కడి సమాజంతో మమేకమై వసుధైవ కుటుంబాన్ని నిర్మిస్తారు. ఈ వసుధ అంతా ఒకే కుటుంబం అనే ప్రామాణిక ప్రపంచ నిర్మాణంలో భారతీయులు ఎప్పుడూ మార్గదర్శకులే.

**అమెరికాలో హిందూ కార్యక్రమాలు ఆ దేశ బహుళసంస్కృతి సంప్రదాయాన్ని పటిష్టం చేస్తుండగా, మరోవైపు ఎదురవుతున్న హిందూ వ్యతిరేక సవాళ్లు అక్కడి హిందువులను మరింత ఐక్యం చేస్తున్నాయి.**

- **భావప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే, తమ హక్కుల కోసం చట్టబద్ధంగా పోరాడటం మరియు స్థానిక సమాజంలో సేవా కార్యక్రమాల ద్వారా సనాతన ధర్మ విశిష్టతను చాటడం ద్వారా అమెరికన్ హిందువులు ఒక ఆదర్శవంతమైన ప్రతిఘటన తీరును ప్రదర్శిస్తున్నారు.**

కానీ ప్రపంచవ్యాప్తంగా పెచ్చరిల్లుతున్న మతోన్మాదం అమెరికాలో కూడా ప్రభావం చూపుతున్నది. ప్రతిగా భారతీయ హిందూ సమాజం అమెరికాలో ప్రతిఘటన చేస్తున్నది.

- **అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం, షుగర్ ల్యాండ్ లోని శ్రీ అష్టలక్ష్మి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన 90 అడుగుల "స్టాచ్యూ ఆఫ్ యూనియన్" హనుమాన్ విగ్రహం చుట్టూ గత కొంతకాలంగా రాజకీయ, మతపరమైన వివాదం రేపుతున్నారు.**

- **సెనేట్ అభ్యర్థి అలెగ్జాండర్ డంకన్ "ఇది క్రైస్తవ దేశం, ఇక్కడ తప్పుడు హిందూ దేవుడి విగ్రహాన్ని ఎలా అనుమతిస్తారు?" అని వ్యాఖ్యానించగా, ఎన్నికల వేడి నేపథ్యంలో జెస్సీ హ్యూస్ అనే కన్జర్వేటివ్ పార్టీ యాక్టివిస్ట్, యూట్యూబర్ విగ్రహం ఫోటోను షేర్ చేస్తూ.. "మేము ఎన్నికల్లో గెలిచినప్పుడు, దీనిని కూల్చివేస్తాం" అని బహిరంగంగా ప్రకటించడం తీవ్ర దుమారం రేపింది.**

ఈ విద్వేషపూరిత ప్రకటనలకు వ్యతిరేకంగా అమెరికాలోని హిందూ సంఘాలు, హిందూ-అమెరికన్ ప్రముఖులు మరియు చట్టసభల ప్రతినిధులు అత్యంత వ్యూహాత్మకంగా మరియు గట్టిగా ప్రతిఘటించారు.

**హిందూ వెటరన్స్ నుండి గట్టి ఎదురుదెబ్బ**
ఈ వివాదంలో అత్యంత బలమైన ప్రతిఘటన యుఎస్ సైన్యంలో పనిచేసిన హిందూ వెటరన్స్ నుండి వచ్చింది.

**US ఆర్మీ కంబాట్ వెటరన్ "రుచిర్ బక్షి" ఎదురుదెబ్బ**
జెస్సీ హ్యూస్ వ్యాఖ్యలపై రుచిర్ బక్షి తీవ్రంగా స్పందించారు.
**నేను నా కుటుంబాన్ని వదిలి, దేశం కోసం యూనిఫాం వేసుకుని యుద్ధానికి వెళ్లింది.. ఎవరో ఒక థర్డ్-రేట్ టాక్ షో వ్యక్తి వచ్చి నా ధార్మిక విశ్వాసాలను కించపరిస్తే చూస్తూ ఊరుకోవడానికా?.. వారు గెలిస్తే నా మతాన్ని, నా దేవుడి విగ్రహాన్ని కూల్చేస్తామని బెదిరిస్తే మౌనంగా ఉండడానికా? అని ప్రజాస్వామ్యబద్ధంగా అతను ప్రతిస్పందించాడు.**

- **అమెరికాలో గెలవడం అంటే హిందూ దేవాలయాలను కూల్చడం అయితే, నేను పోరాడిన దేశం ఇది కాదు. ఇది కేవలం హిందూమతంపై ద్వేషంతో చేస్తున్న వ్యవస్థీకృత దాడి, అంటూ ఆయన చేసిన ప్రకటన సోషల్ మీడియా మరియు అమెరికన్ మీడియాలో పెను సంచలనం సృష్టించింది. ఈ ప్రకటనకు ఇతర అమెరికన్ వెటరన్స్ నుండి కూడా మద్దతు లభించింది.**

**హిందూ అమెరికన్ ఫౌండేషన్ (HAF)**
గతంలో సెనేట్ రేసులో ఉన్న అలెగ్జాండర్ డంకన్ వంటి వారు తమ వ్యాఖ్యలను "నేను కేవలం ప్రశ్న అడిగాను" అని వెనక్కి తగ్గించుకునే ప్రయత్నం చేసినప్పుడు, HAF దానిని తీవ్రంగా ఖండించింది.

"ఇది సాధారణ ప్రశ్న కాదు, హిందూ సమాజంపై ద్వేషాన్ని పెంచే ఉద్దేశపూర్వక ప్రకటన" అని ఎండగట్టింది.

యునైటెడ్ స్టేట్స్ రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కును ఉల్లంఘించేలా ఈ బెదిరింపులు ఉన్నాయని చట్టసభల దృష్టికి తీసుకెళ్లింది.

**యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (USA) లో హిందూ సమాజం అత్యంత విద్యావంతులు, ఆర్థికంగా స్థిరపడిన మరియు గౌరవప్రదమైన మైనారిటీ సమాజాలలో ఒకటిగా గుర్తింపు పొందింది.**

- **అమెరికా జనాభాలో హిందువులు సుమారు 1% ఉన్నప్పటికీ, అమెరికా ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక మరియు రాజకీయ రంగాలలో వారి పాత్ర అపారమైనది.**

ఒకవైపు అమెరికా వ్యాప్తంగా హిందూ సంస్కృతి, దేవాలయాల నిర్మాణం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేగంగా విస్తరిస్తుండగా, మరోవైపు "హిందూఫోబియా" (ఎఅఅఎఐబజూ్ప్రశీఎఱ) లేదా హిందూ వ్యతిరేక ధోరణులు మరియు దాడులు కూడా ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయి.

**ఈ సవాళ్లను అమెరికన్ హిందువులు ప్రతిభావంతంగా ఎదుర్కొంటున్నారు.**

- **అమెరికాలో హిందూ కార్యక్రమాలు మరియు సాంస్కృతిక విస్తరణ**

అమెరికాలో హిందూమతం కేవలం ఒక మతంగానే కాక, ఒక జీవన విధానంగా ప్రసిద్ధి చెందింది. 1965 నాటి ఇమ్మిగ్రేషన్ చట్టం తర్వాత భారతీయ నిపుణుల వలసలు పెరగడంతో హిందూ సమాజం అక్కడ బలపడింది.

**దేవాలయాల నిర్మాణం మరియు పండుగలు**
అమెరికాలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో భవ్యమైన హిందూ దేవాలయాలు వెలిశాయి.

న్యూజెర్సీలోని ప్రసిద్ధ అక్షరధామ్ ఆలయంతో పాటు వందలాది కమ్యూనిటీ ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలుగానే కాక, సాంస్కృతిక వేదికలుగా సేవలందిస్తున్నాయి.

దీపావళి, హోలీ, నవరాత్రి వంటి పండుగలను బహిరంగంగా, వైభవంగా జరుపుకుంటున్నారు. కొన్ని నగరాల్లో దీపావళికి అధికారిక సెలవులు కూడా ప్రకటిస్తున్నారు.

**ఆధ్యాత్మిక మరియు యోగా ప్రభావం**









వేదాంతం, క్రియా యోగా, ఇస్కాన్ (హరే కృష్ణ ఉద్యమం) ద్వారా హిందూ ఆధ్యాత్మికత అమెరికన్ సమాజంలో లోతుగా పాతుకుపోయింది. యోగా, ధ్యానం, కర్మ సిద్ధాంతం వంటివి నిత్య జీవితంలో భాగమయ్యాయి.

**హిందూ హెరిటేజ్ మంత్**
Hindu Heritage Month
అమెరికన్ హిందువుల సహకారాన్ని గుర్తిస్తూ అక్టోబర్ నెలను "హిందూ వారసత్వ మాసం"గా పలు అమెరికన్ రాష్ట్రాలు అధికారికంగా ప్రకటిస్తున్నాయి.

**హిందూ వ్యతిరేక కార్యక్రమాలు ప్రధాన సవాళ్లు**
అమెరికాలో హిందూ సమాజం ఎదుగుతున్న కొద్దీ, కొన్ని వర్గాల నుండి వ్యవస్థీకృత వ్యతిరేకత మరియు వివక్ష కూడా తెరపైకి వస్తున్నాయి.

**దేవాలయాలపై దాడులు**
Vandalism...కాలిఫోర్నియా, విల్మింగ్టన్, న్యూయార్క్ వంటి పలు ప్రాంతాలలో హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం, గోడలపై హిందూ వ్యతిరేక నినాదాలు రాయడం వంటి ఘటనలు జరిగాయి.

**పాఠ్యపుస్తకాల్లో తప్పుడు చిత్రీకరణ**
అమెరికాలోని కాలిఫోర్నియా, టెక్సాస్ వంటి రాష్ట్రాల పాఠశాల పాఠ్యపుస్తకాల్లో హిందూమతాన్ని కేవలం "కుల వివక్ష, పేదరికం, మూఢనమ్మకాలు" ఉన్న మతంగా తప్పుగా, ఏకపక్షంగా చిత్రీకరించే ప్రయత్నాలు జరిగాయి.

**అకడమిక్ బయాస్**
విద్యా రంగంలో వివక్ష .. వెస్ట్రన్ యూనివర్సిటీలలోని కొన్ని సౌత్ ఏషియన్ స్టడీస్ విభాగాలు హిందూ సంప్రదాయాలను, చిహ్నాలను తప్పుగా వ్యాఖ్యానిస్తూ "హిందూఫోబియా"ను పెంచి పోషిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. హార్వర్డ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల వెబ్‌సైట్లలో సైతం హిందూ చిహ్నాలను వక్రీకరించిన సంఘటనలు వివాదాస్పదమయ్యాయి.

**రాజకీయ మరియు సామాజిక వేధింపులు**

రాజకీయాల్లోకి వస్తున్న హిందూ అమెరికన్లను ఉదాహరణకు తులసి గబ్బార్డ్ లేదా శ్రీ థానేదార్ వంటి వారు, వారి మతపరమైన మూలాలను బట్టి టార్గెట్ చేయడం, స్కూళ్లలో హిందూ విద్యార్థులను బుల్లీయింగ్ (అపహాస్యం) చేయడం వంటివి పెరుగుతున్నాయి.

**ప్రతిఘటన తీరు**
పూర్వం ఇలాంటి సవాళ్లపై మౌనంగా ఉండే హిందూ సమాజం, ఇప్పుడు అమెరికా చట్ట పరిధిలోనే అత్యంత చైతన్యవంతంగా, వ్యూహాత్మకంగా ప్రతిఘటిస్తోంది.

**లీగల్ మరియు అడ్వకేసీ సంస్థల ఏర్పాటు**
హిందువుల హక్కుల రక్షణ కోసం బలమైన సంస్థలు ఏర్పాటయ్యాయి.

**హిందూ అమెరికన్ ఫౌండేషన్**
ఇది అమెరికాలో హిందువుల ప్రతిష్టాత్మక హక్కుల సంస్థ. పాఠ్యపుస్తకాల్లో తప్పుల సవరణ, మానవ హక్కుల ఉల్లంఘనలపై కోర్టులలో మరియు ప్రభుత్వ స్థాయిలో లీగల్ పోరాటాలు చేస్తుంది.

**కోఎగ్జిస్టెన్స్ / కోహనా**
Coalition of Hindus of North America - CoHNA
క్షేత్రస్థాయిలో హిందూ యువతను, విద్యార్థులను ఏకం చేస్తూ, వివక్షకు వ్యతిరేకంగా శాంతియుత నిరసనలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది.

**రాజకీయ చైతన్యం మరియు తీర్మానాలు**
అమెరికన్ రాజకీయ వ్యవస్థలో భాగస్వాములవుతూ హిందువులు తమ వాణిని వినిపిస్తున్నారు.

**జార్జియా చారిత్రాత్మక తీర్మానం**
అమెరికాలోనే మొదటిసారిగా జార్జియా అసెంబ్లీ హిందూఫోబియా మరియు హిందూ వ్యతిరేక మతోన్మాదాన్ని అధికారికంగా ఖండిస్తూ తీర్మానం (=వంశీశ్రీబ్‌అశీఅ) ఆమోదించింది.
ఆ తర్వాత జార్జియాలో హిందూఫోబియాను చట్టబద్ధంగా గుర్తించే బిల్లును కూడా ప్రవేశపెట్టారు.

**యుఎస్ కాంగ్రెస్‌లో బిల్లు**
భారతీయ సంతతికి చెందిన ప్రతినిధి శ్రీ థానేదార్ ఆధ్వర్యంలో యుఎస్ కాంగ్రెస్‌లో హిందూఫోబియాను, దేవాలయాలపై దాడులను ఖండిస్తూ ప్రత్యేక తీర్మానాన్ని (ఎశీబంవ =వంశీశ్రీబ్‌అశీఅ 1131) ప్రవేశపెట్టారు. దీనికి ఇరు పార్టీల (రిపబ్లికన్, డెమోక్రాట్) మద్దతు లభించడం విశేషం.

**విద్యాసంస్థల్లో మరియు మీడియాలో అవగాహన**
పాఠశాలల్లో హిందూ విద్యార్థులు వివక్షకు గురికాకుండా ఉండేందుకు నాఖీ వంటి సంస్థలు "యాంటీ బుల్లీయింగ్" (Anti-Bullying) ప్రోగ్రామ్‌లను నడుపుతున్నాయి.

- **పాఠ్యపుస్తకాల్లో హిందూమతం గురించిన సరైన సమాచారాన్ని చేర్చడానికి బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఫ్యాక్ట్-చెక్ (Fact-check) చేస్తూ తిప్పికొడుతున్నారు.**

**హిందుత్వ వైవిధ్యం అమెరికన్లను ఆకర్షిస్తున్నది**

- **అమెరికాలో హిందూమతం కేవలం ఒక మైనారిటీ మతంగానే కాకుండా ఆ దేశ సాంస్కృతిక వైవిధ్యంలో ఒక ముఖ్యమైన భాగస్వామిగా ఎదిగింది. హిందూ వ్యతిరేక శక్తుల నుండి వస్తున్న సవాళ్లను, దాడులను అమెరికన్ హిందువులు చట్టబద్ధమైన మార్గాల ద్వారా, రాజకీయ చైతన్యంతో మరియు వ్యవస్థీకృత సంస్థల ద్వారా సమర్థవంతంగా ప్రతిఘటిస్తున్నారు. అమెరికాలో ఉన్న సార్వత్రిక ప్రజాస్వామ్య విలువలను ఉపయోగించుకుంటూనే, తమ సనాతన ధర్మ మూలాలను కాపాడుకోవడంలో అమెరికన్ హిందూ సమాజం ప్రశంసనీయమైన చొరవ చూపిస్తున్నది.**

విశ్వ గురువుగా ప్రపంచానికి మార్గం చూపిన సనాతన హిందూత్వం ఈ అనంతమైన కాలంలో మబ్బుల చాటుకు వెళ్ళింది. కాల పరీక్షకు తట్టుకొని హైందవ ధర్మం మళ్లీ కణకణ మెరుస్తున్నది.

నిప్పుకు పట్టిన నివురు తొలగుతున్నది. దాదాపు వెయ్యి ఏళ్ల నిరంతర అమానుష అరాచకాన్ని ఎదుర్కొని, రాక్షస పాలనలో నలిగినప్పటికీ సత్యధర్మం ప్రచండ భానుని వలె మళ్లీ వెలుగుతున్నది. భారతీయుడా.. ఆ ఉషోదయాన్ని గమనించు, అనుసరించు.

**ఓ సనాతన హైందవుడా.. నీవు ఒక సింహానివి. స్వయమేవ మృగేంద్రతా..**

- **నాభిషేకో న సంస్కారః సింహస్య క్రియతే మృగైః విక్రమార్జితరాజ్యస్య స్వయమేవ మృగేంద్రతా.**

**అడవిలోని జంతువులన్నీ కలిసి సింహానికి ఎటువంటి పవిత్ర జలాలతో పట్టాభిషేకం చేయవు, లేదా "నువ్వే మా రాజువు" అని పూజా కార్యక్రమాలు నిర్వహించవు. అయినప్పటికీ, సింహం కేవలం తన సొంత బలం, శౌర్యం మరియు పరాక్రమాల ద్వారానే అడవికి స్వయంగా రాజు అవుతుంది.**

ప్రతి హిందువు ఒక మృగరాజు.

**ఓ సనాతన భారతీయుడా!..**
**నీవు సింహానివి.. ఘర్జించు.**

అంధకారంలో అలవటిస్తున్న ఈ ప్రపంచాన్ని శ్రేష్టంగా మార్చు.

**"కృణ్వంతో విశ్వమార్యం"**

---

# ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి పునాది.పట్లోళ్ల విక్రంరెడ్డి

- **సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా గుండ్లపోచంపల్లి డివిజన్‌లో ఉపాధ్యాయుల సన్మానం**

**కరపత్రం ప్రతినిధి మేడ్చల్, సెప్టెంబర్ 25**
ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజా జీవితంలో 25 సంవత్సరాల సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా గుండ్లపోచంపల్లి డివిజన్‌లో సేవా కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ కన్వీనర్ చింతలపూడి రామారావు ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించి, విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి ఇన్‌చార్జ్ పట్లోళ్ల విక్రంరెడ్డి హాజరయ్యారు. మేడ్చల్ రూరల్ ప్రధాన కార్యదర్శి అమరం మోహన్‌రెడ్డితో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, 'సేవా సంకల్ప అభియాన్' ద్వారా ప్రజల మధ్య సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి త్యాగం, అంకితభావం, మార్గదర్శకత్వం వల్లే భావితరాలు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారాని పేర్కొన్నారు.

- **సేవా కార్యక్రమాల వెనుక సామాజిక సందేశం**

ఈ కార్యక్రమశీ సన్మాన కార్యక్రమంగా కాకుండా, విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్రను గుర్తుచేసే సామాజిక కార్యక్రమంగా నిర్వాహకులు నిర్వహించడం హర్షిని ఏమన్నారు. విద్యార్థులకు పండ్లు, బిస్కెట్ల పంపిణీ ద్వారా పిల్లల సంక్షేమం పట్ల సామాజిక బాధ్యతను వారు అందించడం అభినందనీయమన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయం

- **ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవాలు**
- **యువత సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలి: సాంబారి కొమురయ్య**

**చిగురుమామిడి, సెప్టెంబర్ 27**
**కరపత్రం ప్రతినిధి**
అంబేద్కర్ ఆశయాలు.. రాజ్యాంగ విలువలు.. సామాజిక సమానత్వమే లక్ష్యంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సాగిస్తున్న ప్రస్థానం ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకుంది. 1977లో ప్రారంభమైన సంఘం 2026 నాటికి 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన స్వర్ణోత్సవాల మహాసభ ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది.
ఈ చారిత్రాత్మక వేడుకల్లో సంఘం రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొమురయ్య ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఐదు దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోందన్నారు.
ఉద్యోగాలతో పాటు సామాజిక చైతన్యం అవసరం
నేటి యువత కేవలం ఉద్యోగాలు, వ్యక్తిగత అభివృద్ధికే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న అసమానతలను ప్రశ్నించే సామాజిక చైతన్యంతో ముందుకు రావాలని కొమురయ్య పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని యువత అధ్యయనం చేసి, సమాజంలో సమానత్వం కోసం కృషి చేసినప్పుడే ఆయన ఆశయాలకు నిజమైన గౌరవం లభిస్తుందన్నారు.
హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటం
రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు, రిజర్వేషన్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. దళిత, బహుజన, శ్రామిక వర్గాలు సామాజిక న్యాయం కోసం మరింత ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కుల, వర్గ వివక్షలకు తావులేని సమానత్వ సమాజ నిర్మాణమే సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 28,2026

# తెలంగాణ ఉద్యమకారులకు 20 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

▪ సర్పంచ్ నుంచి ఎంపీ వరకు ఉద్యమకారులకు ప్రాతినిధ్యం కల్పించాలి
▪ ప్రాణాలు కోల్పోయిన, అవయవాలు కోల్పోయిన, జైలు పాలైన ఉద్యమకారులను గుర్తించాలి
▪ అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక విధానం ప్రకటించాలి
▪ స్వాగత ఉపన్యాసంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎక్కటీ సంజీవరెడ్డి



**కరపత్రం ప్రతినిది, యాదాద్రి , సెప్టెంబర్ 27:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎక్కటీ సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తించి, అన్ని రాజకీయ పార్టీలు వారికి 20 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక విధానాన్ని ప్రకటించాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనేక త్యాగాలు, పోరాటాలతో సాగిందని సంజీవరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం కోసం వేలాది మంది ఉద్యమకారులు నిరసనలు, ఆందోళనలు, ర్యాలీలు, ధర్నాల్లో పాల్గొని తమ జీవితాలను ఉద్యమానికి అంకితం చేశారని తెలిపారు. ఉద్యమ సమయంలో అనేక మంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడి అవయవాలు కోల్పోయారని చెప్పారు. పలువురు ఉద్యమకారులు కేసులు ఎదుర్కొని జైలు పాలయ్యారని గుర్తుచేశారు.

రాష్ట్ర సాధన అనంతరం కూడా ఉద్యమకారుల త్యాగాలను విస్మరించకుండా వారికి గౌరవం, గుర్తింపు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల కుటుంబాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సామాజికంగా, రాజకీయంగా వారికి అండగా నిలవాలని కోరారు.

▪ **సర్పంచ్ నుంచి ఎంపీ వరకు అవకాశం కల్పించాలి**

ఉద్యమకారులకు గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు రాజకీయ అవకాశాలు కల్పించాలని ఎక్కటీ సంజీవరెడ్డి కోరారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా, మండల పరిషత్‌లలో ఎంపీటీసీలుగా, జిల్లా పరిషత్‌లలో జెడ్పీటీసీలుగా, శాసనసభలో ఎమ్మెల్యేలుగా, పార్లమెంట్‌లో ఎంపీలుగా ఉద్యమకారులకు అవకాశం కల్పించే విధంగా అన్ని రాజకీయ పార్టీలు తమ విధానాలను రూపొందించాలని సూచించారు.

కేవలం ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించడం మాత్రమే కాకుండా రాజకీయ పార్టీల సంస్థాగత నిర్మాణంలోనూ ఉద్యమకారులకు సముచిత స్థానం ఇవ్వాలని అన్నారు. పార్టీ పదవులు, కమిటీలు, స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యమకారుల పాత్రను గుర్తించి ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

▪ **త్యాగాలను గుర్తించి రాజకీయ గుర్తింపు ఇవ్వాలి**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారి త్యాగాలకు రాజకీయ గుర్తింపు లభించినప్పుడే వారి పోరాటానికి పూర్తి గౌరవం దక్కినట్లవుతుందని సంజీవరెడ్డి అన్నారు. ఉద్యమంలో ముందుండి పోరాడిన అనేక మంది ప్రస్తుతం రాజకీయ అవకాశాలకు దూరంగా ఉన్నారని పేర్కొన్నారు.

ప్రాణాలు కోల్పోయిన ఉద్యమకారుల కుటుంబాలు, అవయవాలు కోల్పోయిన బాధితులు, కేసులు ఎదుర్కొన్న వారు, జైలు జీవితాన్ని అనుభవించిన ఉద్యమకారులను గుర్తించి వారి సేవలను అధికారికంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమంలో వారి పాత్రను గుర్తించి తగిన గౌరవం కల్పించాలని కోరారు.

▪ **ఎన్నికలకే పరిమితం కాకుండా ప్రాధాన్యం**

ఉద్యమకారులను ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తు చేసుకోకుండా, పార్టీ నిర్ణయాల్లోనూ వారికి ప్రాధాన్యం కల్పించాలని ఎక్కటీ సంజీవరెడ్డి అన్నారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వారిని గుర్తించి రాజకీయ నిర్ణయాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.

అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల సమస్యలపై ఒకే వేదికపై చర్చించాలని, 20 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే అంశంపై తమ పార్టీ విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం వారి త్యాగాలకు ఇచ్చే గౌరవంగా భావించాలని అన్నారు.

తెలంగాణ ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడంతో పాటు, ఆ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని గుర్తించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యతగా భావించాలని ఎక్కటీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఉద్యమకారులకు రాజకీయంగా అవకాశాలు కల్పించేందుకు అన్ని పార్టీలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# గొంతు కోసుకుని వ్యక్తి మృతి

▪ అనారోగ్యంతో కొంతకాలంగా ఇబ్బందులు.. ఘటనపై పోలీసుల దర్యాప్తు

**కరపత్రం ప్రతినిది, జమ్మికుంట, సెప్టెంబర్ 27:** మొత్కులగూడెం గ్రామంలో ఓ వ్యక్తి గొంతు కోసుకున్న ఘటనలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బలబద్ర రామారావు (60) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. బీపీ, షుగర్ తదితర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అనారోగ్య కారణాలతో గతంలో పలుమార్లు జీవితంపై విరక్తితో మాట్లాడేవాడని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. సుమారు 13 రోజుల క్రితం అతని భార్య శివమ్మ తన కుమార్తె ప్రసవం నిమిత్తం నరసరావుపేటకు వెళ్లింది. ఈ క్రమంలో రామారావు ఇంటివద్దనే ఉన్నాడు.

ఈ నెల 26న మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో రామారావు బాత్‌రూమ్‌లో కిందపడిపోవడాన్ని సమీపంలోని ఇద్దరు వ్యక్తులు గమనించి, అతడిని మంచంపై కూర్చోబెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఈ విషయాన్ని అతని భార్యకు తెలియజేశారు.



మరుసటి రోజు ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో శివమ్మ ఫిర్యాదుదారుడికి ఫోన్ చేసి తన భర్త ఇంట్లో మంచంపై రక్తస్రావంతో ఉన్నాడని సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. దీంతో ఫిర్యాదుదారుడు అక్కడికి వెళ్లి చూడగా రామారావు గొంతు వద్ద గాయంతో రక్తస్రావం జరుగుతున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ కొద్దిసేపటికే రామారావు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి గల ఖచ్చితమైన కారణాలు, ఘటనకు సంబంధించిన ఇతర అంశాలపై విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# రేషన్ డీలర్ల జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఆంజనేయులు





**కరపత్రం ప్రతినిది వినుకొండ, సెప్టెంబర్ 27 :** పల్నాడు జిల్లా వినుకొండ మండలం విటంరాజుపల్లి గ్రామం వద్ద ఆదివారం జరిగిన జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం (రేషన్) నిర్వహణదారుల సంక్షేమ సమైక్య జిల్లా స్థాయి సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జీవీ మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్దేశించిన సంక్షేమ ఫలాలు సమర్ధవంతంగా చేరాలంటే రేషన్ బియ్యం, నిత్యావసర వస్తువులను ప్రతి నిరుపేద కుటుంబానికి, సక్రమంగా అందించాలని పిలుపునిచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డీలర్లు బాధ్యతాయుతంగా సేవలు అందించాలని ఆయన సూచించారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం

▪ సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బీజేపీ-- బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదానం

**కరపత్రం ప్రతినిది, జమ్మికుంట, సెప్టెంబర్ 27:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జమ్మికుంట పట్టణం, జమ్మికుంట రూరల్, ఇల్లందకుంట, వీణవంక మండలాల బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఈ శిబిరంలో పార్టీ నాయకులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రక్తదానం అనేది అత్యంత విలువైన సామాజిక సేవ అని పేర్కొన్నారు. ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సల సమయంలో రక్తం అవసరమయ్యే వారికి సకాలంలో రక్తం అందుబాటులో ఉండేలా రక్తదాన శిబిరాలు దోహదపడతాయని తెలిపారు. ఒక వ్యక్తి చేసే రక్తదానం మరో వ్యక్తి ప్రాణాలను కాపాడే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు.





సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రక్తదానంతో పాటు ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు సేవా భావాన్ని విస్తరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి అత్యవసర సమయంలో అవసరమైన వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొల్కని రాజు పాల్గొన్నారు.

అలాగే సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్, టంగుటూరి రాజ్‌కుమార్, బచ్చు శివకుమార్, సీహెచ్. నరసింహరాజు, రాచపల్లి ప్రశాంత్, కైలాకోటి గణేష్, మహేష్, సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్, పవన్, జమ్మికుంట రూరల్ మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్, సంపెల్లి సంపత్ రావు, ఆకుషాపూర్ గ్రామ సర్పంచ్ కవిడే కుమార్, ఈశ్వర్, బాలచందర్, హరీష్, కొమ్ము అశోక్, శ్రీధర్, పల్లపు రవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకులు పంజాల అనిల్, ఆవుల తిరుపతి, తూర్పాటి శంకర్, గండు హరికృష్ణ, సురేందర్ రెడ్డి, గోపి, సాయి, మణి, ఆదిత్య తదితరులతో పాటు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. సేవా కార్యక్రమాలకు యువత మరింతగా ముందుకు రావాలని కోరారు. భవిష్యత్‌లో కూడా ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని బీజేపీ, బీజేవైఎం నాయకులు తెలిపారు.

# విజయవాడలో విషాదం – విధుల్లోనే సీఐ అలీ మృతి

**కరపత్రం ప్రతినిది విజయవాడ, సెప్టెంబర్ 27 :**



విజయవాడ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నున్న సీఐ అలీ విధులు నిర్వహిస్తూ ఒక్కసారిగా అస్వస్థతకు గురైనట్లు సమాచారం. గాంధీనగర్‌లోని ధర్నా చౌక్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటు రావడంతో ఆయన కుప్ప కూలినట్లు తెలుస్తోంది. వెంటనే తోటి సిబ్బంది ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన మృతి చెందినట్లు సమాచారం. సీఐ అలీ మృతితో పోలీసు శాఖలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సహచర పోలీసు అధికారులు, సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. విధుల్లో ఉండగానే అధికారి మృతి చెందడం విజయవాడ పోలీసు వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను పాటిద్దాం..

– ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా ఘనంగా నివాళులు అర్పించిన ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు...

**కరపత్రం ప్రతినిది కరీంనగర్:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన తొలి దశ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా హన్మకొండ లోని హంటర్ రోడ్డు లో వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ భవన్ వద్ద నెలకొల్పిన బాపూజీ విగ్రహానికి ప్రజా సంఘాల నాయకుల తో కలిసి రైతు ప్రజా సంఘాల జేసీసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పోలాడి రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా, తెలంగాణ ఉద్యమ కారుడిగా ప్రజల హక్కుల కోసం



నిరంతరం పోరాడిన ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసిన మహనీయుడు మలిదశ ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచిన గొప్ప నాయకుడని రామారావు అన్నారు. కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ మలి దశ ఉద్యమ ప్రారంభం లో హైదరాబాద్ లోని జల సౌద లోని తన ఇంటిని ఉద్యమ కార్యాలయం కొరకు కొండా లక్ష్మణ్ కేటాయించిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. సమాజంలో సమానత్వం, స్వచ్ఛత,న్యాయం కోసం శ్రామికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన ఆశయాలను, స్ఫూర్తి ని మనమందరం కొనసాగిద్దాం అని పోలాడి రామారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల నర్సింహ్మారెడ్డి, కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, హన్మకొండ జిల్లా పద్మ శాలి సంఘం అధ్యక్షుడు బచ్చు ఆనందం ప్రధాన కార్యదర్శులు యేదాసు వెంకటేశ్వర్లు, డిబ్బి రమేష్, వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆకుల రవీందర్, ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. వీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిది అందోలు సెప్టెంబర్ 27:** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలో, ఆదివారం పద్మశాలి ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని, చేనేత సహకార సంఘం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.



అనంతరం సంఘ పాలకవర్గ సభ్యులు, నేతన్నలు, కులస్తులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ... కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం, చేనేత కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిని, ఆయన ఆశయాలను కొనసాగించాలని, పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బాపూజీ సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

పద్మశాలి కుల అభ్యున్నతికి, చేనేత రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, ప్రతి ఏటా జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చిట్యాల మధు, మెట్టు రమేష్, పడిగే సత్యం, అనంత్ రాజ్, గొంగ కృష్ణ, బండారు లక్ష్మి, మంత్రి ఇందిరా, పద్మశాలి కులస్తులు కోషికే సత్యం, పులగం శ్రీనివాస్, లక్ష్మణ్, పెద్దశాలి రాజేందర్, వెంకట నర్సింగ్ రమేష్, చేనేత కార్మికులు ఏశాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.